ప్రజాశక్తి
శుక్రవారం 13 జూన్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

బడి గంట మోగింది.!

- పాఠశాలల బాట పట్టిన విద్యార్థులు
- సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం ప్రారంభం..
- కౌన్సిలింగ్ మూడ్‌లో ఎస్టీటీలు



ఒంగోలులో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభిస్తున్న జేసీ, కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయుల బదిలీల నడుమ గురువారం నాడు బడి గంట మోగింది. ప్రభుత్వ బడులు తెరుచుకున్నాయి. గురువారం నుంచి 2025-26 విద్యా సంవత్సరం ఆరంభమైంది. విద్యార్థులందరూ బడిబాట పట్టారు. జిల్లాలోని 2,122 జిల్లాపరిషత్ పరిధిలోని అన్ని పాఠశాలలు, 28 కేజీబీవీలు, 38 మున్సిపల్ పాఠశాలలు, 49 ప్రభుత్వ పాఠశాలలు, 91 ఎయిడెడ్ పాఠశాలలు, 9 మోడల్ పాఠశాలలు, 12 సాంఘిక సంక్షేమ గురుకులాలు, 42 ట్రైబల్ పాఠశాలలు, రెండు నవోదయ, రెండు కేంద్రీయ విద్యాలయాలు సుమారు 600 ప్రైవేట్ పాఠశాలలు గురువారం తెరుచుకున్నాయి.

కూటమి ప్రభుత్వం ▶ 2లో



కేక్ తినిపించుకుంటున్న దామచర్ల సత్య, మంత్రి స్వామి

అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల ముందుకు..

3లో ▲

అన్నదమ్ముల ఆత్మహత్య

మెయిన్ 6లో ▲

విస్తృతంగా ఉపాధి హామీ పనులు

మంత్రి గొట్టిపాటి

6లో ▲

గ్రంథాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ నిధులు రూ.23.10 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉంటాయని వాటి ద్వారా విలువైన సమాచారాన్ని తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అనంతరం పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం ద్వారా ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు యు.నారాయణరెడ్డి, డి.రామిరెడ్డి, సంజీవి, పాఠశాల హెచ్ఎం కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సత్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు సహకరించాలి

ప్రజాశక్తి-కనిగిరి: పారిశుధ్యం మెరుగుకు పట్టణ ప్రజలు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం పట్టణంలోని చెప్పులు బజార్, ఐస్‌ఫాల్ సెంటర్, గార్లపేట రోడ్డు ప్రాంతాలల్లో మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం సైడు కాలువల్లో పేరుకుపోయిన పూడిక చెత్తను మున్సిపల్ కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఖాళీ ప్రదేశాల్లో, సైడు కాలువల్లో వేయకుండా మున్సిపల్ కార్మికులకు అందజేయాలన్నారు. సమస్యలు ఎక్కడైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. పట్టణ ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

బాలికకు గురుకులంలో సీటు

ప్రజాశక్తి-పీసీపల్లి

మండలంలోని మురుగుమ్మి ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న బాలికకు గురుకుల పాఠశాలలో సీటు వచ్చినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే జై శంకర్ తెలిపారు. మేలింగి లెన్సీ తమ పాఠశాలలో గత సంవత్సరం నాలుగో తరగతి చదివిందన్నారు. అనంతరం జరిగిన పరీక్షల్లో సీటు సాధించి సింగరాయకొండలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చేరినట్లు ఆయన తెలిపారు. లెన్సీకి సీటు రావడం పట్ల హైస్కూల్ ఉపాధ్యాయులు విలియం, పిడి బలరాం, గ్రామస్తులు అభినందించారు.



బాలికను అభినందిస్తున్న దృశ్యం

బడి గంట మోగింది..

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టిన తొమ్మిది రకాల పాఠశాలల నిర్వహణ గురువారం నుంచి అమలు కానుంది. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలలో సుమారు 1,80,000 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం ప్రకారం జిల్లాలో 352 ఫౌండేషన్ పాఠశాలలు, 1,395 బేసిక్ ప్రైమరీ పాఠశాలలు, 85 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, 38 డౌన్ గ్రేడ్ బేసిక్ ప్రైమరీ, మరో 44 డౌన్ గ్రేడ్ మోడల్ ప్రైమరీ, 318 హైస్కూళ్లు, 49 హైస్కూల్ ప్లస్ బేసిక్ ప్రైమరీ, 14 హైస్కూల్ ప్లస్ మోడల్ ప్రైమరీ పాఠశాలలు, ఆరు అప్‌గ్రేడ్ హైస్కూల్ ప్లస్ న్యూబేసిక్ ప్రైమరీ హైస్కూల్, 76 అప్‌గ్రేడ్ హైస్కూల్ న్యూ మోడల్ ప్రైమరీ స్కూల్స్ వంటి తొమ్మిది రకాల బడులు గురువారం నుంచి అమలు కానున్నాయి.

గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117 రద్దు చేయడంతో మిగిలి ఉన్న టీచర్లలో కొందరిని క్లస్టర్ స్థాయిలో ఉంచి, సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుడు హాజరు కాని పాఠశాలలో క్లస్టర్ టీచర్‌ను అక్కడికి పంపించి విద్యాబోధన కొనసాగిస్తారు. ఈ ప్రక్రియ గురువారం నుంచి అమలవుతుంది.

గురువారం నుంచే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యంతో భోజనం అందించే ప్రక్రియను ప్రారంభించింది. ఒంగోలు నగరంలో డి ఆర్ ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకష్ణ, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. తల్లికి వందనం ప్రారంభిస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ పథకం కింద పాఠశాల పారిశుద్ధ్య ఖర్చులకు రూ.2 వేలు మినహాయించుకుని రూ.13 వేలు చొప్పున తల్లుల ఎకౌంట్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు మండల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలానికి చెందిన ఎక్కువ మంది అధికారులు హాజరు కాలేదు. ప్రధానంగా వేసవి కాలం కావడంతో తాగునీటి సమస్య మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై చర్చించటానికి ఆ శాఖకు సంబంధించి అధికారి, అలాగే పంచాయతీరాజ్ అధికారులు హాజరయ్యారు. ఆర్టీసీ, ఆర్డబ్ల్యూఎస్, ఫారెస్ట్, పశు వైద్యాధికారి మరియు కొంతమంది అధికారులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. వాళ్ళ బాటలోనే ప్రజాప్రతినిధులు హాజరుకాకుండా వాళ్ల భర్తలు హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన జడ్పిటిసి సభ్యులు నుసుం వెంకట నాగిరెడ్డి మాట్లాడారు. మండలంలో పనిచేసే అధికారులు ప్రజా సమస్యలను గుర్తించి ఈ పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రజలతో ఎప్పుడు అందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యలను పరిష్కరిస్తే వాళ్ళ మన్ననలు పొందుతామన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీదేవి, ఎంఆర్ఓబి రజనీకుమారి, వైద్యాధికారి డాక్టర్ పి.ప్రవీణ్ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎస్ఎస్‌డబ్ల్యూఏ ఒంగోలు రీజియన్ అధ్యక్షునిగా శెట్టిపల్లి కొండయ్య

ప్రజాశక్తి-కనిగిరి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ స్టేట్ సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఒంగోలు రీజియన్ నూతన కమిటీ ఎన్నిక ఒంగోలులో గురువారం జరిగింది. కనిగిరి ఆర్టీసీ డిపోలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న శెట్టిపల్లి కొండయ్య అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షునిగా ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎస్కే కమల్ సాహెబ్, జాయింట్ సెక్రెటరీగా కానిస్టేబుల్ జీఎన్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి కొండయ్య మాట్లాడుతూ ఒంగోలు రీజియన్ పరిధిలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన కమిటీ సభ్యులను సెక్యూరిటీ సిబ్బంది, యూనియన్ నాయకులు అభినందించారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు



శెట్టిపల్లి కొండయ్య

రాయితీలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో గత ఐదు సంవత్సరాల కాలంలో అమలు కాని కార్మికుల రాయితీలను పునరుద్ధరించి అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండలం దాసల్లపల్లి, నరవ గోపాలపురం గ్రామాలలో ఉపాధి పర్యటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరవ గోపాలపురంలో పని ప్రదేశంలో ఉపాధి సమస్యలపై ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడానికి తప్పుపట్టారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రానికి విడుదల చేయాల్సినటువంటి ఉపాధి నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. గౌండ్ల బాలకోటయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, డి.గోపాల్, డి.వేడుగొండలు, ఆర్.ఏడుకొండలు, పి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల ముందుకు..

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి
- ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తాము ప్రజలు ముందుకు వెళ్తున్నామని, వైసిపి నాయకులా అబద్ధాలు, మాయమాటలు చెప్పి మోసం చేయడం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శింగరాయకొండలో కొండపి నియోజకవర్గస్థాయి విజయోత్సవ ర్యాలీ, సభ గురువారం నిర్వహించారు. పాకల రోడ్డు వద్ద ర్యాలీని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం పాకల రోడ్డు నుంచి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీగా వచ్చి అక్కడ ఉన్న ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య స్వామికి, మంత్రి స్వామి దామచర్ల సత్యకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో చేర్చి మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హస్టళ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. శింగరాయకొండ ఇనాములు భూములు విషయమై నలుగురు మంత్రులతో కమిటీ వేసినట్లు తెలిపారు. త్వరలోనే పరిష్కారమవుతుందని తెలిపారు.

కార్యకర్తలకు అండగా దామచర్ల కుటుంబం
రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

కార్యకర్తలకు దామచర్ల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. కొండపి నియోజకవర్గంలో అప్పటి పెద్దాయనగా ఉన్న దామచర్ల ఆంజనేయులు. ఇప్పుడు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేసిన అభివద్ధి తప్ప వైసిపి హయాంలో చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రాక్షసుడి పాలన పోయిందని ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఆ రాక్షసుడి తలుచుకుంటూనే కొంతమంది నాయకులు, అధికారులు అల్లాడిపోతున్నారని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్లకు ఒకచోట మినీ పోర్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే రామాయపట్నం పోర్టును ప్రారంభించనున్నట్లు తెలిపారు. కరేడు వద్ద బిపిసిఎల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో అనేక మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. సంగమేశ్వరం ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, అడకా స్వాములు, మాధవ, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, మించల బ్రహ్మయ్య, నక్క బ్రహ్మేశ్వరరావు, సుదర్శి ప్రసాదరావు, పి.శ్రీనివాసరావు, చిగురుపాటి శేషగిరి, కనిగిరి వెంకటేశ్వర్లు, బైరపనేని మోహన్‌రావు, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, సర్పంచి సైతం చంద్రశేఖర్, సన్నెబోయిన మాలకొండయ్య, శీలం సుబ్రహ్మణ్యం, నర్రా రాంబాబు, షేక్ సంధానిబాషా, ఇమ్మడిశెట్టి రామారావు పాల్గొన్నారు.

టంగుటూరు.: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా టంగుటూరు బొమ్మల సెంటర్‌లో రాష్ట్ర మారిటైం బోర్డు చైన్మన్ దామచర్ల సత్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సత్యకు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు, టిడిపి అధ్యక్షుడు కామని విజయకు మార్, బెజవాడ వెంకటేశ్వర్లు, కామని నాగ శ్రీను పాల్గొన్నారు. జరుగుమల్లిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కామేపల్లిలో మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు కేక్ కట్ చేశారు. ఎం. నిడమాలూరులో టిడిపి గ్రామ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్ కేక్ కట్‌చేశారు.

కొండపి : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని నాయుడుపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, నాయకులు బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, టి.కృష్ణారెడ్డి, చింతల వెంకటరావు, గుండపనేని రామూర్తి నాయుడు, దామా మురళి తదితరులు ఉన్నారు.

నాగులుప్పలపాడు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ౧టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటరులోన్ను ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఈదర కష్ణారావు, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివాసరావు, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకట శేషయ్య, టిడిపి గ్రామ అధ్యక్షుడు వెంకట్రావు పాల్గొన్నారు.

చీమకుర్తి : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత స్థానిక నెహ్రూ నగర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్ రావు, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రాంబ్రహ్మం, పుట్టా బ్రహ్మయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకటనారాయణ, ఉన్నం సుబ్బారావు, గోగినేని శ్రీనివాసరావు, పిచ్చి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మద్దిపాడులో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ కేక్ కటింగ్ చేశారు. తొలుత ఎన్‌టిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన పోయి సూపరిపాలన స్వర్ణంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచి ఉప్పుగుండూరి నాగేశ్వరావు, పోతినేని శ్రీనివాసరావు, మండవ రంగారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి రామలింగం, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవబత్తిన ప్రసాద్, అజయ్, యూనిట్ ఇన్‌ఛార్జి శివ కష్ణ,ముళ్ళూరి మురళి, మండవ గోపి చంద్, చుండూరి రఘు రామ్, ముత్తనపల్లి రామలిగయ్య, మండవ శివనందరావు, మండవ కోటేశ్వరరావు, కాకర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



శింగరాయకొండలో ర్యాలీలో పాల్గొన్న మంత్రి స్వామి, దామచర్ల సత్య


టంగుటూరులో మాట్లాడుతున్న దామచర్ల సత్య


చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


మద్దిపాడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్


శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

పిన్నికకు జగన్ పరామర్శ

పజాశక్తి-టంగుటూరు

పొగాకు పంట గిట్టుబాటు ధర కల్పించాలని 1983 మార్చి 14న రైతులు బంద్‌కు పిలుపు నిచ్చారు. టంగుటూరులో శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న రైతులపై పోలీసులు లాఠీఛార్జి చేసి బాష్పవాయువును ప్రయోగించారు. అనంతరం కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో జరుగుమల్లి మండలం పంగులూరివారి పాలెం గ్రామానికి చెందిన పిన్నిక కోటేశ్వరరావు, కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుండపనేని వెంకయ్య, దావగూడూరు గ్రామానికి చెందినమరో రైతు మరణించారు. పిన్నిక కోటేశ్వరరావు వైసిపి జరుగుమల్లి మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసరావు తండ్రి. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహనరెడ్డి పిన్నిక శ్రీనివాసరావును పొదిలి పర్యటనకు వచ్చిన సందర్భంగా బుధవారం పరామర్శించారు. అప్పటి ఘటన గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పిన్నిక శ్రీనివాసరావు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారివద్ద నున్న పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జగన్‌మోహన్ రెడ్డిని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, వైసిపి మాజీ కన్వీనర్ బత్తిన మదన మనోహర్, బొట్లగుంట మాల్యాద్రి, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, కోయి కృష్ణ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, బ్రహ్మయ్య, పెద్దిరెడ్డి తదితరులు ఉన్నారు.


తహశీల్దారుకు శుభాకాంక్షలు చెబుతున్న గ్రామస్తులు

తహశీల్దారుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -మద్దిపాడు : మద్దిపాడు తహశీల్దారు ఉద్యోగ్య బాధ్యతలు చేపట్టిన వేమూరి ఆదిలక్ష్మిని ఇనమన మెళ్లూరు గ్రామ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దారును కలిసిన వారిలో టిడిపి గ్రామ అధ్యక్షుడు నైనాల భావణ్నారాయణ, నాయకులు దొప్పా సుబ్బయ్య, భీమవరపు శ్రీనివాస రావు, కోటు అంజిబాబు, గంగవరపు జోసఫ్, డ్రైవర్ శేషయ్య, దొప్పా శేషయ్య, సుబ్బారావు, ఎడ్లూరి సురేష్ ఉన్నారు.

కామ్రేడ్ లక్కపోగు చిన్న మోషేకు నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పెరిదేపి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యుడు లక్కపోగు చిన్న మోషే ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మోషే సంస్మరణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు మోషే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా సిపిఎం నిర్వహించిన ఉద్యమాలు, ప్రజాసంఘాల కార్యక్రమాల్లో కామ్రేడ్ మోషే చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన వారు మోషే జ్ఞాపకాలను స్మరించుకున్నారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య, గంటెనపల్లె వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కేజీ.మస్తాన్ బాలకోటయ్య, కంకణాల రమాదేవి, సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, నాయకులు అంకలకుర్తి బ్రహ్మయ్య, ఎం. చిన్న పేతురు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, పిచ్చయ్య, ఎ. జాంబులు, విశ్రాంతి, అంజమ్మ, ప్రభాకర్, కొండయ్య. గంగమ్మ ఉన్నారు. .


నివాళులర్పిస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల ప్రచారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ శింగరాయకొండ శ్రీరాంనగర్ మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు డిజె సౌండ్ సిస్టంతో గురువారం ప్రచారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద గ్రేస్, ఉపాధ్యాయులు సుజాత మాలేపాటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పాఠశాల ప్రారంభించిన రోజునే ఉపాధ్యాయులు డిజె సౌండ్‌తో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.


డిజెతో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు



విద్యార్థులు ప్రదర్శిస్తున్న నృత్యం

నయన మనోహరం.. శాస్త్రీయ నృత్యం

ప్రజాశక్తి-టంగుటూరు



అలంకరణలో అమ్మవారు

జరుగుమల్లి మండలం కామేపల్లి లోని శ్రీ పోలేరమ్మ తల్లి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పోలేరమ్మ వార్షిక తిరుణాళ్ల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఐదు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. కామేపల్లిలోని సహస్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యంతో పాటు భరత నాట్యం అలరించింది. విద్యార్థుల హావభావాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సహస్ర డైరెక్టర్ గుమ్మళ్ల శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిలను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

పట్టుదలతో విజయం సాధించాలి

ర్యాంకర్లకు ఎమ్మెల్యే ఉగ్ర అభినందనలు

ప్రజాశక్తి-కనిగిరి

కృషి పట్టుదలతో విజయం సాధించవచ్చని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు 9 మంది విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు వచ్చేలా కష్టపడి చదివి సత్తాను చాటి కళాశాలకు మరియు కనిగిరికి మంచి పేరు తీసుకురావడం సంతోషకరమన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాష్ట్రస్థాయిలో విద్యార్థులు నిలవడం హర్షనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ టి.వెంకట్ రెడ్డి, కళాశాల బృందం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా చక్కటి ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న రైతులు

పొగాకు రైతుల ఆందోళన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పొగాకు వేలం కేంద్రం వద్ద హైవేపై గురువారం కనిగిరి మండలం చాకిరాల క్లస్టర్‌కు చెందిన పొగాకు రైతులు ఆందోళన చేపట్టారు. రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. పొగాకు రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లోగ్రేడ్ రకం పొగాకు కూడా కొనుగోలు చేయాలని కోరారు. నోబిడ్స్ లేకుండా చూడాలన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అన్ని కంపెనీల ప్రతినిధులు కొనుగోలు ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై రైతులు నిరసన తెలియజేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్సై తుళ్లూరు శ్రీరామ్ పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి నిరసన కార్యక్రమాన్ని ఉపసంహరించుకునేలా చేశారు.

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

ఏడాది పూర్తయిన సందర్భంగా వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-కనిగిరి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి శ్రేణులు ఉత్సాహంగా గురువారం అమరావతి గ్రౌండులో వేడుకలు చేసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారంతో సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం కల్పించబడుతోందన్నారు. ప్రభుత్వ సహకారంతో కనిగిరి అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఏడాది కాలంలో కనిగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్క్, రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కంగారు మదర్ కేర్ ఏర్పాటు చేశామన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు తిరిగి ప్రారంభమయ్యాయన్నారు. బైపాస్ రహదారి, పైపులైన్ మరమ్మతులు, పంపు సెట్‌లు, ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ, క్యాన్సర్, కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, రైతుబజార్, ట్రిపుల్ ఐటీ, గన్నవరం బ్రిడ్జి పునఃప్రారంభం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తొలి ఏడాదిలో నిర్వహించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై బ్రోచర్‌ను స్థానిక నాయకుల సమక్షంలో విడుదల చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబ్బుల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాస రెడ్డి, టిడిపి నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, ముచ్చుమారి చెంచిరెడ్డి, నుదురుపాటి సుబ్బయ్య, తమ్మినేని సురేంద్ర రెడ్డి, పచ్చవ వెంకటేశ్వర్లు, గంగవరపు నాగిరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, అచ్చాల రవి, కనిగిరి మనోహర్ రావు, చింతలపూడి తిరుపాలు, చీర్ల నాగార్జున యాదవ్, రాచర్ల వెంకటనారాయణ, ఈదర రవికుమార్, కొబ్బరి బోండాల సుబ్బారావు, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి, కరణం అరుణమ్మ, తులసి, పార్వతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ముండ్లమూరు: విధ్వంసం నుండి వికాసం వైపు ఆంధ్ర రాష్ట్రం అడుగులు వేస్తున్న శుభఘడియలని, ఈరోజు మనకు ఒక పండుగ రోజు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలోని శంకరాపురం నుంచి ముండ్లమూరు బస్టాండ్ వరకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కూటమి ఏడాది పాలనకు జేజేలు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ అరాచక విధ్వంస పాలనకు స్వస్తి చెప్పి ప్రజా జన రంజక కూటమి పాలన అందించి ఏడాది పూర్తయిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజా జనరంజక పాలనను అందిస్తున్నటుల తెలిపారు. నేడు తల్లికి వందనంతో తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ, కురిచేడు, దర్శి ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: కూటమి ప్రభుత్వంలో ఏడాది సుపరిపాలన అందించిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం హనుమంతం పాడు మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల ఉపాధ్యక్షులు శ్యామల వెంకటేశ్వర్లు, గాయం రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాలనారాయణ, చీకటి వెంకటసుబ్బయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, కోటపాటి శేషయ్య, రాతిరెడ్డి పిచ్చిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, పెంచికల రామకృష్ణ, మురహరి నరసయ్య, కత్తి తిరుపాలు, గట్ల కృష్ణారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, కూడలి దశరథ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బూసి కోటిరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్ రూరల్: టిడిపి నాయకులు స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి ఎన్ సీ మాలకొండయ్య, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పునుగుబాటి రవి కుమార్, పాములపాటి నరసయ్య, కోనంగి వెంకట కొండయ్య, చావా చంద్ర శేఖర్, దర్శిగుంట్ల అది నారాయణ, బండారు వెంకట రమణ, కామానబోయిన వెంకటస్వామి, కువ్వారపు యేసు రత్నం, మహబూబ్ బాషా, దేవండ్ల తిరుపతయ్య ముద్దులూరి వెంకటరాజు, యడవల్లి సుబ్బయ్య, ఏనుమల రమణారెడ్డి, చామల తిరుపతి రెడ్డి, రుద్దరాజు రాజేంద్ర, మిరియం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి మండలం బల్లిపల్లి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవి.ఎస్ పార్వతి ఆధ్వర్యంలో గురువారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ పిల్లలను అందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరిపి పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించారు. అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర రెడ్డి, వై.ఆదిరెడ్డి, అంగనవాడీ కార్యకర్తలు షేక్ షర్మిల, అరుణ, సుజాత సహాయకులు శివకుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలలకు సన్నబియ్యం అందజేత

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్: విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలు సాధించాలని టీడీపీ మండల నాయకులు అన్నారు. పాఠశాలలు ప్రారంభం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంను ప్రారంభించారు. విద్యార్థి మిత్రలో భాగంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్ ఖాదరున్నీసా బేగం, ఎస్‌ఎంసి చైర్మన్ షేక్ హు స్సేన్ బి, సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, ఎస్‌ఎంసి వైస్ చైర్మన్ బి మోహన్ రావు, టిడిపి నాయకులు ఎన్‌సీ మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, చెరుకుపల్లి వెంకటరెడ్డి, చావా చంద్రశేఖర్, వల్లపుశెట్టి వెంకటనారాయణ, కొనంగి వెంకటకొండయ్య, యనమల రమణారెడ్డి పాల్గొన్నారు.

పామూరు: పామూరు కేజీబీవీలో నాణ్యమైన సన్నబియ్యం వినియోగాన్ని గురువారం ఏఎంసీ చైర్మన్ యారో శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ వాసుదేవరావు, ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య, కరుణ కుమారి, మెయింట నరసింహారావు, శేష మోష, ఉప్పలపాటి హరిబాబు, ముబీన మౌలాలి, పారా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. మొదటి రోజున ఎంఈఓ కరుణ కుమారి, హెచ్‌ఎం కోటిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కొండలరావు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పీసీపల్లి: కేజీబీవీకి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు. బాలికలకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం ఈ బియ్యాన్ని పంపిణీ చేసినట్లు ఎంఈవో ఆర్.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య పులి ప్రతాప్, ఏనుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి-కనిగిరి: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్, సార్డ్స్ సంస్థల ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రతి ఒక్కరిని బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి బాలకర్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని అన్నారు. అనంతరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నారాయణ రెడ్డి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్, న్యాయవాది పాశం పిచ్చయ్య శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, పారా లీగల్ వాలంటీర్లు, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జిఎస్‌అండ్‌జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, సార్డ్స్ సంస్థ ప్రతినిధి సలోమి, న్యాయ సేవాధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి విద్యారంగ ప్రత్యేకం



ఉత్తమ విద్యా కేంద్రంగా 'శ్రీ గోవిందాంబిక'

ప్రజాశక్తి-అద్దంకి

ఉన్నత విలువలు అత్యుత్తమ బోధనతో పాటు క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది భవిష్యత్తుకు బలమైన పునాదిని ఏర్పాటు చేయడంలో 'శ్రీ గోవిందాంబిక' గత కొన్ని సంవత్సరాలుగా విద్యానగర్ కేంద్రంగా జూనియర్ కాలేజీని నిర్వహిస్తున్నది. ఒకవైపు కార్పొరేట్ ప్రపంచంతో పోటీ పడుతూనే తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెంచుకున్న ఆశలకు భరోసా కల్పించేలా తమ వంతు కృషి చేస్తున్నట్లు శ్రీ గోవిందాంబికా జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ బొడ్డు నాగార్జున తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న సాధారణ ఆపై స్థాయి గల విద్యార్థులను కార్పొరేట్ విద్యాసంస్థలు విభిన్న ఆకర్షణలతో లాగేసుకుంటున్నాయని అన్నారు. ఇంటర్మీడియట్ బోధిస్తూనే మెయిన్స్, నీట్ మరియు ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి కాంపిటేటివ్ పరీక్షల ప్రత్యేక శిక్షణ కోసం కామాక్షి క్యాంపస్‌ను అదనంగా నిర్వహిస్తున్నామని తద్వారా మెయిన్స్ నీట్ ఎంసెట్‌లకు లాంగ్ టర్మ్ కోచింగ్ ద్వారా ఉత్తమ శిక్షణ ఇచ్చేందుకు ఈ క్యాంపస్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని సౌకర్యాలతో పాటు బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకట్రావు తెలిపారు. 2024-25 మార్చి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సీనియర్ ఇంటర్లో పోతుగట్టి చరిష్మా 977 మార్కులు, ఉదయగిరి మౌనిక 963 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అకాడమిక్ డైరెక్టర్ రామానాయుడు తెలిపారు. అలాగే 900 పైబడి మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్లో బైపీసీ విభాగంలో చిలకా ఝాన్సీ 432 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారని ఎంపీసీ విభాగంలో బాల నిహారిక 462 మార్కులతో టౌన్ సెకండ్ సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే 400 పైబడి 22 మంది విద్యార్థులు మార్పులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రమించిన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ విద్యా బోధనలో మేటి 'హెూలీ ఫెయిత్'

ప్రజాశక్తి-అద్దంకి : అద్దంకి నియోజకవర్గ కేంద్రంలో మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉత్తమ విద్యకు కేరాఫ్ అడ్రస్ గా హెూలీ ఫెయిత్ నిలుస్తుంది. ఉన్నత లక్ష్యాలతో కార్పొరేట్ ఫలితాల సాధనే ధ్యేయంగా మూడు దశాబ్దాలుగా సేవలందిస్తూ అద్దంకి ప్రాంత విద్యా నైపుణ్యాల అభివృద్ధికి చేయూతనందిస్తుంది. గడచిన 26 సంవత్సరాలలో 17 సంవత్సరాలు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రేరణగా నిలుస్తుంది. ప్రతి ఏటా తమ పూర్వ విద్యార్థులు సాధించిన ఫలితాలు కంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి అనే టార్గెట్‌తోనే తమ బోధనా పద్ధతులను నిరంతరం మార్చుకుంటున్నామని కరస్పాండెంట్ పి.హెఫ్సి బా అరుణ్ కుమార్ అన్నారు. 2021-22లో 589 మార్కులతో పాటు 36 మంది విద్యార్థు లు 500 పైబడి మార్కులు సాధించారన్నారు. 2022-23లో 57 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా 593 మార్కులు అత్యధిక మార్కులుగా నిలిచాయన్నారు. అలాగే 2023-24లో కూడా 593 మార్కులు అత్యధికంగానూ 51 మంది పైబడి 500 మార్కులు సాధించారన్నారు. 2024-25లో 595 మార్కులు అత్యధికంగానూ 56 మంది 500 కు పైబడి మార్కులు సాధించారన్నారు. ఇలా ప్రతి సంవత్సరం గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించే దిశగానే తమ ప్రయాణం సాగుతుందన్నారు. 2024-25లో ఎం.గేయ అక్షయ గీతిక 595 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 594 మార్కులతో బి.నందిని ద్వితీయ స్థానంలోనూ 593 మార్కులతో ఎం.వీరయ్య చౌదరి తృతీయ స్థానంతో పాటు జి.నీరజ్ సాయి తేజ 591 మార్కులు సాధించి తమ విద్యాసంస్థను అగ్రపీఠంలో నిలిపారన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

గుణాత్మక విద్యా బోధనలో...
ఆర్కిడ్స్ హై స్కూల్

ప్రజాశక్తి-అద్దంకి : క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన సాగిస్తూ విద్యార్థుల్లో గుణాత్మకమైన ఫలితాలను రాబట్టడంలో ఆర్కిడ్స్ హై స్కూల్ ఉత్తమ కృషి సాగిస్తున్నది. అద్దంకిలోని పోతురాజు గండి కేంద్రంగా దశాబ్ద కాలం పైబడి అతి సాధారణమైన విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ నూరు శాతం ఉత్తీర్ణతను సాధిస్తున్నది. పేద తల్లిదండ్రులకు ఆసరాగా వారి పిల్లలను తీర్చిదిద్దే ఉత్తమ విద్యా కేంద్రంగా ఆర్కిడ్స్ హై స్కూల్‌ను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ పనకా కిరణ్ బాబు తెలిపారు. పిల్లలను అసాధారణంగా తీర్చిదిద్దటంలో తమ వంతు ప్రయత్నం సాగిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఐఐటీలో శిక్షణ కూడా నిర్వహిస్తున్నామన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో తమ పాఠశాలకు చెందిన కొండముది దివ్యశ్రీ 584 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. బత్తుల హర్షిత్ 582 మార్కులు, అద్దంకి జాహ్నవి 580 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. మొత్తం 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 550 పైబడి 9 మంది సాధించారన్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరికి 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విశేష కృషి చేసిన అధ్యాపక బృందానికి సంపూర్ణ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అత్యుత్తమ ఫలితాల సాధనలో..
భవిష్య హై స్కూల్

ప్రజాశక్తి-అద్దంకి: విద్యా విధానం పట్ల అవగాహన, విద్యార్థుల శక్తిసామర్థ్యాల పట్ల అంచనాతో నిర్మాణాత్మక విద్యా బోధన ద్వారానే అత్యుత్తమ ఫలితాల దిశగా భవిష్య హైస్కూల్ ప్రయాణం సాగుతోంది. అద్దంకిలోని శ్రీనగర్ కేంద్రంగా దశాబ్దం కాలం పైబడి సాగుతున్న 'భవిష్య' ప్రతి ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలను సాధిస్తుంది. విద్యార్థుల స్థాయి ఏదైనా వారికి వారి మీద నమ్మకం కల్పించి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా వారిని సన్నద్ధం చేయటమే భవిష్య హైస్కూల్ ప్రాథమిక లక్ష్యం అని ఆ సంస్థ కరస్పాండెంట్ పి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్కూలు ప్రారంభించినప్పటి నుండి అదే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ మరియు వారి కోసం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో రెండు ఇన్‌స్పైర్ అవార్డులు తమ విద్యార్థులు గెలుచుకున్నారన్నారు. పాఠశాల ప్రారంభం నుండి కార్పొరేట్ ఫలితాలకు దీటుగా ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైబడి మార్కులు సాధించే ప్రభంజనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. 2024-25 మార్చి పదో తరగతి ఫలితాలలో తమ విద్యార్థి పి.లాస్య 590 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 550కి పైబడి 14 మంది మార్కులు సాధించారన్నారు. 500 పైబడి 29 మంది మార్కులు సాధించారని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల శ్రమకు అంకిత భావం కలిగిన అధ్యాపక బృందం కృషికి నిరంతరం ప్రోత్సహించే తల్లిదండ్రుల ఉమ్మడి విజయమే భవిష్య హైస్కూల్‌ను అగ్రస్థానంలో నిలిపిందని మధుసూదన్ రెడ్డి తెలిపారు.

ఆధునిక సాంకేతిక విద్యలో అగ్రస్థానం 'బెల్ అండ్ బెన్నెట్'

ప్రజాశక్తి-అద్దంకి : మారుతున్న పరిస్థితులను అందిపుచ్చుకునేలా అకాడమిక్ ఎడ్యుకేషన్‌తో పాటు సాంకేతిక విద్యను జోడించి విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన పునాదిని నిర్మించడంలో బెల్ అండ్ బెన్నెట్ కృషిని పలువురు హర్షిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా అద్దంకి విద్యారంగంలో వినూత్నమైన ఆవిష్కరణలు చేపట్టే విద్యాసంస్థల్లో బెల్ అండ్ బెనెట్ కూడా ఉంది. రేపటి కాలపు సవాళ్లను చిరునవ్వుతో అందుకోగల ఆత్మవిశ్వాసాన్ని నేటి విద్యార్థులకు అందిద్దాం అనే బలమైన నినాదంతో ఎప్పటికప్పుడు విద్యాబోధనలో మార్పులు చేసుకుంటూ పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారికి తగిన ఆత్మవిశ్వాసం కల్పించడంలో తమ కృషిని కొనసాగిస్తున్నామని బెల్ అండ్ బెనట్ హై స్కూల్ కరస్పాండెంట్ విజయ్ కుమార్ అన్నారు. 2024 25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన బి.సురేంద్రబాబు 593 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారన్నారు. జి.చరణ్ సాయి 582, ఎస్.వైష్ణవి 580 మార్కులతో అగ్రస్థానంలో ఉన్నారన్నారు. 550 పైబడి మార్కులను 25 మంది విద్యార్థులు సాధించగా 500 పైబడి 49 మంది విద్యార్థులు సాధించారన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు అద్భుత ఫలితాలను సాధించడంలో నిరంతరం శ్రమిస్తున్న అధ్యాపక బృందానికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



విస్తృతంగా ఉపాధి హామీ పనులు

- ఎక్కువ పని జరిగితే ఎక్కువ డబ్బులు వస్తాయి
- ముప్పవరం సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 126 మందికి రూ.96 లక్షలు సీఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధి హామీ పనిని విస్తృతంగా జరపాలని, కూలీలందరికీ పని చూపించాలని, పనిలేదని ఎవ్వరినీ పంపవద్దని, అవకాశం ఉన్న మేర అందరికీ పని కల్పించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. ఉపాధి పని ఎంత ఎక్కువగా చేస్తే అంత డబ్బులు వస్తాయని అన్నారు. నియోజవర్గంలో విస్తృతమైన అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అన్నారు. మండలంలోని ముప్పవరంలో గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని అన్నారు. స్థానిక బీసీ కాలనీలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు, సైడ్ డ్రయిన్స్ నిర్మించామని, రూ.15 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో మరో రోడ్డు నిర్మించినట్లు చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు రూ.3కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మించేందుకు అనుమతి లభించిందని చెప్పారు. మరో నెలలో ఈ రోడ్డు పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ముప్పవరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణించవచ్చని అన్నారు. ప్రతి గ్రామానికి కనీసం రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. నియోజకవర్గంలోని సాగర కాలువల మరమ్మత్తులకు రూ.3కోట్లతో పనులు మొదలు పెట్టామని అన్నారు. నల్లబర్లి పొగాకు కొనుగోలు ప్రారంభించినట్లు తెలిపారు. మార్కెట్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అద్దంకి, కొరిసపాడు, పంగులూరు పరిధిలోని 126 మందికి రూ.96లక్షల సీఎం సహాయనిధిని చెక్కుల రూపంలో అందజేశారు. బీసీ కాలనీలోని సిమెంట్ రోడ్డు, సైడ్ డ్రైన్స్ ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముప్పవరంలోని 16 మంది చిరు వ్యాపారులకు తోపుడుబళ్లను తన సొంత నిధులతో అందచేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు పి సింగారావు, ఎంపిడిఒ కె స్వరూపరాణి, ఈఓఆర్డీ కె సుమంత్, ఎఇ గడ్డం హనుమంతరావు, గోరంట్ల అనిల్ కుమార్, ఎపిఓ సంతోషం, పంచాయతీ కార్యదర్శి జానీ బేగం, టిడిపి నాయకులు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ జెడ్పీటిసి కర్రీ వెంకట సుబ్బారావు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, రామకూరు ఉప సర్పంచ్ పెడవల్లి అశోక్, బొప్పూడి నాగేశ్వరరావు, బత్తుల వెంకటరావు, నార్నె శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, నార్నె సుబ్బారావు, బైట మంజులూరు మాజీ సర్పంచ్ శివరాజు, శ్రీనివాసరాజు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, వలపర్ల సుబ్బారావు, దూళిపాళ్ల రాజేష్, బోరెడ్డి ఓబులు రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, గుదిబండ్ల ఆదిరెడ్డి, మస్తాన్‌వలి, అమర్తపూడి ఏసోబు (చిన్న), ఎస్‌కె జకారియా, పచ్చవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు : రూ.40 కోట్లతో గుంతల మయంగా ఉన్న రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని సజ్జాపురంలో రూ.1.20కోట్లతో నిర్మించిన బిటి రోడ్డును ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన ఎల్‌ఒసిలను అందజేశారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సంతమాగులూరు ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, తహశీల్దారు కె రవిబాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, నాయకులు చేవూరి వాసురెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, నాగభోతు సుజాత, కొనికి గోవిందమ్మ, గాడిపర్తి వెంకట్రావు, పసుపులేటి కోటేశ్వరరావు, వేముల లక్ష్మయ్య, డి గాలెయ్య, నక్కా వెంకటేశ్వర్లు, మాదాల సుబ్బారావు పాల్గొన్నారు.

పచ్చాకు ముఠా కార్మికులను ఆదుకోండి : సిపిఎం

ప్రజాశక్తి - పంగులూరు

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పచ్చాకు ముఠా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సిపిఎం ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు కోరారు. ముప్పవరం గురువారం వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. కొరిసపాడు మండలం ప్రాసంగలపాడుకు చెందిన పది కుటుంబాల పచ్చాకు కార్మికులు నెల్లూరు జిల్లా మర్రిపూడి మండలం డిజిపేట గ్రామంలో పొగాకు పనికి వెళ్లారని, గత మార్చి 13న ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో వాళ్ల నివాసం ఉంటున్న గుడిసెలు కాలిపోయాయని తెలిపారు. అందులోని గ్యాస్ సిలిండర్లు, పొయ్యిలు, బట్టలు, నగదు, సరుకులు, వంట పాత్రలు మొత్తం కాలిబూడిదై కట్టు బట్టలతో మిగిలారని వివరించారు. సుమారు రూ.10లక్షల వరకు నష్టపోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి నష్టపోయిన పచ్చాకు కార్మికులకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఈ విషయమై ఈపాటికే కలెక్టర్‌తో మాట్లాడానని, తప్పకుండా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా కళాకారుడు నందవరపు, జాన్ సాహెబ్ పాల్గొన్నారు.


మంత్రి గొట్టిపాటితో మాట్లాడుతున్న ఉబ్బా వెంకటేశ్వర్లు

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ప్రచారం


నూజిల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పంగులూరు

విద్యా సంవత్సరం ప్రారంభమైంది. విద్యార్థులను వెతుక్కుంటూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు, అందులో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతున్నారు. పిల్లల్ని సురక్షితంగా బస్సుల్లో తమ పాఠశాలకు తీసుకెళ్లి సురక్షితంగా ఇంటికి తీసుకొస్తామని, మంచి చదువు చెప్పి, వారి ఆలవనా పాలన చూస్తామని, పిల్లలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు హామీ ఇస్తూ తిరుగుతున్నారు. ఈ ప్రచారానికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కూడా గ్రామాల్లో తిరిగి ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించండని కోరుతున్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, పుష్టికరమైన ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్య ఇంగ్లీష్ మీడియంలో బోదిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించండంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరగడమే కాకుండా ఆకర్షణీయమైన ఫ్లెక్సీలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. 1నుండి 5వ తరగతి వరకు ఐదుగురు ఉపాధ్యాయులుచే బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం తోపాటు బలమైన తెలుగు పునాది ఇక్కడ ఉంటుందని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి ఉచితంగా మూడు జతల యూనిఫాం, ఉచితంగా బ్యాగ్, బెల్టు, షఉ, సాక్స్, ఇస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరిస్తున్నారు. చేతి వ్రాత నైపుణ్యంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, స్వచ్ఛమైన వాతావరణంలో సురక్షితమైన పాఠశాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని పేర్కొంటున్నారు.



పంగులూరు రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ


విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న కృష్ణమోహన్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం ప్రాథమిక పాఠశాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులను ఉత్తేజపర్చే విధంగా పిల్లలకు గులాబీ పువ్వులు ఇచ్చి పూలు చల్లుతూ సర్పంచి టి కృష్ణమోహన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ నిర్వీర్యం అవుతున్న నేపథ్యంలో ప్రైవేటు స్కూలు వైపు మొగ్గ చూపే తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రోత్సహించి మెరుగైన బోధన, సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి నిధులు పెంచాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం సామాజిక బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లోని పేద దళిత విద్యార్థులకు మెరుగైన విద్య అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, శ్యాంబాబు, అంగన్వాడీ కార్యకర్త శారద, బుజ్జి, గ్రామ పెద్దలు రామారావు, రమేష్, గోపి, శ్రీనివాసరావు, దాసు పాల్గొన్నారు.


భవనం ప్రారంభిస్తున్న మోపిదేవి, శివప్రసాద్

నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 10 వార్డులోని సుస్మితా నర్సింగ్ హోమ్ నూతన భవనంను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, దేవినేని మల్లికార్జునరావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించే హాస్పిటల్‌గా సుస్మిత నర్సింగ్ హోం నిలుస్తుందని నాయకులు అన్నారు. డాక్టర్ లీలా కృష్ణకుమారి అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దుట్టా రామచంద్రరావు, మత్తి అనురాధ భాస్కరరావు, చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశి విశ్వనాథ గుప్తా పాల్గొన్నారు.


పశువుల షెడ్డు ప్రారంభిస్తున్న వీరబద్రయ్య

పశువుల షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

టిడిపి కూటమి ప్రభుత్వం రైతాంగానికి వెన్నంటే ఉంటుందని టిడిపి నాయకులు నాశిక వీరభద్రయ్య అన్నారు. మండలంలోని సర్వోదయ కాలనీలో ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో నిర్మించిన పశువుల షెడ్డును ఆయన గురువారం ప్రారంభించారు. రైతులకు లబ్ధి చేకూరే విధంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు రూ.2.30లక్షలతో నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్, కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.


చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

హైవే బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారిలో నష్టపోయిన బాధితులు అందరికీ ఆర్థిక సాయం అందుతుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యలయంలో జాతీయ రహదారిలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ వద్ద ఇళ్ళు కోల్పోయిన 52మందికి రూ.1.15 కోట్ల విలువైన చెక్కులను ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడుతో కలసి గురువారం అందజేశారు. తహశీల్దారు గోపి కృష్ణ పాల్గొన్నారు.


ఎఒను అభినందిస్తున్న సిబ్బంది

ఎఒ లావణ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వ్యవసాయ అధికారిగా రామినేని లావణ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. సంతమాగులూరు ఏఓగా విధులు నిర్వహిస్తున్న ఆమె సాధారణ బదిలీల్లో భాగంగా మార్టూరుకు బదిలీ అయ్యారు. రైతు సేవాకేంద్రం పరిధిలోని అర్హులైన ప్రతి రైతు వేలిముద్రలు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు తెలియజేయాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు నమోదు చేయించేలా కృషి చేయాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను సిబ్బంది అభినందించారు.

వెల్లలచెరువులో అన్నదానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువులో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులతో గ్రామంలో కిటకిటలాడి తిరుణాల వాతావరణం సంతరించుకుంది. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతా రామారావు, చింతా గోవిందు, చింతా శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-టంగుటూరు

ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులకు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మండల పరిధిలోని కందులూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పాటికే వ్యవసాయ పనులు పూర్తయినట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పనులు తప్ప ఎలాంటి ఆసరా లేదని తెలిపారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా 50 శాతం మందికి కూడా కల్పించడం లేదన్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఉంటే వారికి పనులు కేవలం 25 రోజులు మాత్రమే పని లభిస్తుందన్నారు. అక్టోబర్ వరకూ సుమారుగా నాలుగు నెలల పాటు జిల్లాలో కూలీలకు వ్యవసాయ పనులు ఉండే అవకాశం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క కూలీకి వంద రోజుల పనిదినాలు, లేదా కుటుంబానికి కనీసం 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. పనిచేసిన కూలీలకు వారానికి ఒకసారి వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు 12 వారాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస రోజు వారీ వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. పనులు చేసే క్రమంలో కూలీలు అనేక ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. వేసవి తాకిడికి వడదెబ్బ తగిలి మరణిస్తున్నట్లు తెలిపారు. మృతులకు రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రమాదాలలో గాయపడి పని చేయలేని పరిస్థితుల్లో ఉన్నవారికి పరిహారంతో పాటు మస్టర్ వేసి ఉపాధి వేతనం అందించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి. మోజస్ మాట్లాడుతూ జాబ్ కార్డు లేని వారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

కొండపి : కష్టజీవులు పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి కూలీలు వేతన బకాయిలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెజె.మస్తాన్ డిమాండ్ చేశారు. కొండపి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మస్తాన్ మాట్లాడుతూ కూలీలకు మూడు నెలల నుంచి వేతన బకాయిలు ఉన్నట్లు తెలిపారు. వేతనాలు ఇవ్వక పోతే వారు ఎలా బతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యకు పెద్దపీట

ప్రజాశక్తి-సింగరాయకొండ

కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యంతో అన్నం పెడతామని చెప్పి పేదల ఆశలకు సున్నం పెట్టిందని దుయ్యబట్టారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2అవుల శ్రీనివాసరావు, హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం ఎఒగా కిషోర్‌బాబు

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం వ్యవసాయ అధికారిగా జి. కిషోర్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎఒగా పనిచేసిన మోహన్ రెడ్డి బాపట్ల జిల్లాకు టెక్నికల్ ఏవోగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కిషోర్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఒను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ అజయ్ కుమార్, కరీముల్లా, విఎఎలు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహులు ,రెడ్డప్ప పాల్గొన్నారు.

ఇకెవైసి చేయించుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ సహాయకుల వద్ద ఇకెవైసి చేయించుకోవాలని ఎఒ యుగంధరరెడ్డి తెలిపారు. ఇకెవైసి పూర్తి చేసుకున్న రైతులకే మాత్రమే అన్నదాత సుఖీభవ నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఇకెవైసి పెండింగ్ ఉన్న వాళ్లకు నగదు జమ కాదని తెలిపారు. జమ్ములపాలెం రైతు సేవా కేంద్రంలో ఇకెవైసి ప్రక్రియను గురువారం పరిశీలించారు.

మద్దిపాడు ఎఒగా స్వర్ణలత

ప్రజాశక్తి -మద్దిపాడు

మద్దిపాడు ఎఒగా జి.స్వర్ణలత గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె టంగుటూరులో ఎఒగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది ఎఒ స్వర్ణలతకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డిఎం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆర్‌టిసి సిబ్బంది మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఒంగోలు డిపో మేనేజర్ డి శ్రీనివాసులు తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణా అత్యంత నేరపూరిత మైందని తెలిపారు. మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి రవాణా నివారణపై ఆర్‌టిసి డిపో ప్రాంగణంలో ప్రకాశం జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్ మాట్లాడుతూ ఎన్ డిపిఎస్ చట్టాల పట్ల డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు రవాణా, వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారం తెల్పేందుకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 1972 చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలను గుర్తిస్తే ట్రోల్ ఫ్రీ నంబర్ సమాచారం అందించాలన్నారు. పార్సిల్ విభాగంలో పనిచేస్తున్న హమాలీ వర్కర్స్‌కు గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు.

పౌష్టికాహారానికి ప్రాధాన్యత : జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అంద జేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పేర్కొన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా బలవర్ధకమైన సన్నబియ్యంతో (ఫైన్ క్వాలిటీ ఫోర్టిఫైడ్ రైస్) వండిన ఆహారాన్ని స్థానిక డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం జేసీ వడ్డించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందేలా మెనూలో మార్పులు చేసినట్లు తెలిపారు. రేషన్ షాపుల నుంచి కాకుండా నేరుగా మండల స్థాయి స్టాక్ పాయింట్ల నుంచే బియ్యం పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బియ్యం సంచులపైన ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుందన్నారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా ఎక్కడి నుంచి సరఫరా అయ్యాయి?, ఎప్పుడు ప్యాక్ చేశారు? తదితర అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. ఈ వివరాల ద్వారా నాణ్యతలో ఏమైనా తేడా అనిపిస్తే తిరిగి వాపస్ చేయవచ్చని తెలిపారు. విద్యార్థి దశ నుంచే మంచి ఆహారపు, జీవనశైలిని అలవాటు చేసుకోవాలన్నారు. వార్తాపత్రికలు చదవడం, యోగాసనాలు సాధన చేయటాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. వరప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అప్పారావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న జేసీ

గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల పరిశీలన

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువలను సెంట్రల్ వాటర్ కమిషన్ చీఫ్ నోడల్ అధికారి గణేష్ కుమార్, గుండ్లకమ్మ ప్రాజెక్టు ఎస్ఇ నాగమురళీ మోహన్ ,ఇఇ శ్రీహరి,డిఇ కరిముల్లాతో కలిసి గురువారం పరిశీలించారు. నాగులుప్పలపాడు మండలం పోతవరం గ్రామ సమీపంలో కాలువలను పరిశీలించారు ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు ,రైతులు గణేష్ కుమార్‌ను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువలు పూడిక, చిల్లచెట్లతో నిండి పోయినట్లు తెలిపారు. ఫలితంగా చివరి భూముల వరకూ నీరు అందడం లేదని తెలిపారు. కాలువల్లో పూడికతీత, చిల్లచెట్లు తొలగించి చివరిభూముల వరకూ నీరందించాలన్నారు. కాలువల ద్వారా నీరు సక్రమంగా పారే విధంగా సిమెంట్‌తో రివిట్ మెంట్ లైనింగ్ ఏర్పాటు చేయాలన్నారు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పరిధిలోని భూములన్నింటికీ పూర్తిస్థాయిలో నీరు అందాలంటే 5 టిఎంసిల నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రాజెక్ట్ డిజైన్‌లో ఒంగోలుకు తాగునీరు అందించాలన్న ప్రతిపాదన చేయలేదన్నారు తాగునీరు పేరుతో ఒంగోలుకు 1.5టిఎంసిల నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా ప్రాంత పొలాలకు సాగునీరు , ప్రజలకు తాగునీరు కొరత ఏర్పడుతుందన్నారు స్పందించిన నోడల్ అధికారి గణేష్ కుమార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల్లో పూడిక తీత, చిల్లచెట్ల తొలగింపు పనులను వచ్చేవారం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. లైనింగ్ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చిరుకూరి వెంకట్రావు, మారెళ్ళ అనీల్, రాయపాటి మల్లేశ్వరరావు, నార్నె చెంచయ్య, తుమ్మల రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువలను పరిశీలిస్తున్న గణేష్ కుమార్

ప్రజలను తిప్పుకోవద్దు

మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పకుండా తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. తూర్పునాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజలను రోజుల తరబడి తిప్పుకోవద్దని తెలిపారు. ప్రజలకు సకాలంలో హౌసింగ్ పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

రహదారి భద్రతా నియమాలు తప్పనిసరి

డిటిసి సుశీల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్కూల్ బస్సు డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల ఆదేశించారు. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి విద్యాసంస్థలు పున్ణప్రారంభమైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ స్కూలు బస్సులకు యాజమాన్యాలు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా పొందాలని సూచించారు. సదరు వాహనాలకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు వెంటనే చెల్లించాలన్నారు. వాహన పర్మిట్, బీమా పత్రాలు, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రంతో పాటు వాహన చోదకుడు హెవీ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనలపై జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హామీల అమలు దిశగా చర్యలు

- కేబినెట్ కమిటీ నివేదికతో 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు
- 2027 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తాం..
- తీరప్రాంతాల్లో ఎయిర్‌పోర్టు.. ఫిషింగు హార్బర్, షిప్‌మేకింగ్
- జిల్లా డెయిరీ పునరుద్ధరణపై ఎన్‌డిడిబితో సంప్రదింపులు
- 'ప్రజాశక్తి'తో మంత్రి డాక్టర్ డోలాశ్రీబాలవీరాంజనేయస్వామి



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల సమయంలో జిల్లా ప్రజానీకానికి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించామని, కొన్ని అమలులోకి వచ్చాయని మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. ఏడాది పూర్తయిన సందర్భంగా నాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు 'ప్రజాశక్తి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రధానంగా ఆనాడు ప్రజల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ఇచ్చిన హామీ మేరకు కేబినెట్‌లోనూ చర్చించామన్నారు. దీనిపై ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాని నివేదిక ఆధారంగా మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలిపేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తే జరగాల్సినవి చాలా ఉన్నాయన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు. 2027 నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తామన్నారు. నిర్వాసితులకూ ప్యాకేజీలు అందజేసి అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు చేపట్టామన్నారు. మిగిలిన పనులను పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లా డెయిరీ విషయం కొంత సంక్లిష్టంగానే ఉందన్నారు. దీనిపై ఎన్‌డిడిబితో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు స్థాయిలో దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తీరప్రాంతాల్లో చూస్తే ఒంగోలు వద్ద ఎయిర్‌పోర్టు భూసేకరణ దశలో ఉందన్నారు. దీనిపై డిపిఆర్‌ను తయారు చేసేపనిలో ఉన్నారన్నారు. కొత్తపట్నం వద్ద ఫిషింగు హార్బర్, చినగంజాం వద్ద షిప్‌మేకింగు ప్రాజెక్టులు రానున్నాయన్నారు. ఇవన్నీ త్వరలో ఓ కొలిక్కి వస్తాయన్నారు. ఉమ్మడి ప్రకాశంలో రామాయపట్నం వద్ద హెచ్‌పిసిఎల్ ప్రాజెక్టు రానుందన్నారు. కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ఒంగోలు నుంచి బేస్తవారిపేట వరకూ నాలుగులైన్ల రహదారి నిర్మాణం బిఒటి పద్ధతిలో చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగంలో అభివృద్ధికి అవకాశాలపై స్టడీ చేయిస్తున్నామని చెప్పారు. జిల్లాలో రాజకీయ సమన్వయం కూడా బాగానే ఉందన్నారు. ఎవరి పనులు వాళ్లు చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. వివాదాలకు తావులేకుండా పాలన సాగుతోందన్నారు. ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన దామచర్ల సత్య, నూకసాని బాలాజీలకు రాష్ట్ర స్థాయి ఛైర్మన్‌లుగా అవకాశం రావడం మంచి పరిణామమన్నారు. ఇక తన నియోజకవర్గంలో ఏడాదిలో సిమెంట్లు రోడ్లు, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్; ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్ తదితర శాఖల ద్వారా రూ.65 కోట్ల నుంచి 70 కోట్లు విలువగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంక్షేమానికి సంబంధించి సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే ఒకటి అమలులోకి రాగా తాజాగా తల్లికి వందనం అమలులోకి వచ్చిందన్నారు. మిగతా పథకాలను త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు కట్టుబడి తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఇక సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో నూతన హాస్టల్ భవనాల కోసం రూ.30 కోట్లు, మరమ్మతుల కోసం రూ.13 కోట్లు నిధులు కేటాయించామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

జగన్‌కు భద్రత కల్పించడంలో

పోలీసులు విఫలం

- జగన్ పర్యటన భగ్నం చేసేందుకే టీడీపీ దాడులు
- దాడులకు తెగబడ్డ వారిని శిక్షించాలి
- మీడియా సమావేశంలో వైసీపీ నేతలు



మాట్లాడుతున్న బూచేపల్లి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పొదిలిలో చేపట్టిన రైతు పోరుబాట కార్యక్రమానికి భద్రత కల్పించడంలో పోలీసులు విఫలం చెందారని వైసీపీ నాయకులు ఆరోపించారు. గురువారం ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ శాసన సభ్యులు అన్నా వెంకటరాంబాబు, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబులతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు టిడిపి నిరసన ముసుగులో దాడులకు పాల్పడిందని, దాడులకు తెగబడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాము రైతు పోరుబాటకు ముందస్తు అనుమతి తీసుకుంటే, అదే రూట్‌లో టీడీపీ మహిళలు నిరసన చేపట్టడానికి ఏ విధంగా అనుమతిస్తారని ప్రశ్నించారు. జగన్ కాన్వాయ్ పై చెప్పులు, రాళ్లు, నల్ల బెలూన్లు విసిరినట్లు స్పష్టంగా కనిపిస్తుంటే, దాడులకు పాల్పడ్డ వారిని వదిలేసి.. ఏకపక్షంగా విచారించి వైసీపీ కార్యకర్తలపై రెండు కేసులు బనాయించడంపై ఆయన మండిపడ్డారు. 307 సెక్షన్ తో కేసు పెట్టవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ గాయపడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం జగన్ పర్యటన ను భగ్నం చేయడానికి మార్కాపురం శాసనసభ్యులు నారాయణ రెడ్డి, టీడీపి నాయకులు గునుపూడి భాస్కర్ మూడు రోజులు పాటు ప్రణాళికలు రచించి నిరసన ముసుగులో కార్యకర్తలను రెచ్చగొట్టి, కవ్వించి రాళ్లు చెప్పులు వేయించారని ఆరోపించారు. దాడుల ఘటన పై తాము ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

మాజీ శాసన సభ్యులు అన్నా రాంబాబు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డవారిని, ప్రేరేపించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి.రమణారెడ్డి, బొట్ల రామారావు, బొట్ల సుబ్బారావు, కఠారి శంకరరావు, మహిళా అధ్యక్షురాలు దుంపా రవణమ్మ, మన్నం శ్రీధర్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

రెండోరోజూ ఎస్‌జిటిలకు కౌన్సిలింగ్



పాత జడ్పీ కార్యాలయంలో ఎస్జీటీల కౌన్సిలింగ్ చేపట్టిన డిఇఒ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెండోరోజూ గురువారం ఎస్‌జిటిల బదిలీలకు కౌన్సిలింగ్‌ను డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ ప్రారంభించారు. సీనియారిటీ జాబితా లోని 601 నుంచి 1300 వరకు గల ఉపాధ్యాయులను హాజరు పరిచారు. ప్రక్రియలో ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో డిసిఇబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ డిఇఒ బి చంద్రమౌళేశ్వరరావు, ఎంఇఒ కిషోర్ బాబు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఇఒలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు 700 మందికి కౌన్సిలింగ్..

శుక్రవారం నాడు మరో 700 మంది ఎస్జిటిలకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు డిఇఒ ఎ కిరణ్ కుమార్ గురువారం రాత్రి ప్రకటించారు. ఫైనల్ బదిలీ జాబితాలోని 1301 నుంచి 2000 వరకు ఉన్న ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలకు పాత జడ్ పి కార్యాలయం వద్దకు హాజరు కావాలని ఆయన తెలిపారు. స్పెషల్ పాయింట్స్, స్పౌజ్ పాయింట్స్ మరియు ప్రిఫరెన్షియల్ క్యాటగిరి కింద దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు వారి ఎస్సార్ (సర్వీస్ పుస్తకము) తప్పనిసరిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు.